RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష్ణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 86 | బుధవారం 29 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లు



పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్‌ఆర్‌బి పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు.

- దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయి
- విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి
- దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు
- కాంగ్రెస్ హయాంలోనూ ఆర్‌ఆర్‌బి పేపర్ లీక్
- లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

వివరాలు 2లో..

## నేనెక్కడికీ పారిపోలేదు: ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి



2

## విదేశీయులే లక్ష్యంగా కోట్ల రూపాయల సైబర్ మోసం.. ప్రధాన నిందితుడి అరెస్ట్



2

## కోర్టు వీడియోలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..



కోర్టు విచారణల వీడియోలపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు వీడియోలను అనుమతి లేకుండా సోషల్ మీడియా, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రసారం చేయడంపై కఠిన ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. కోర్టు విచారణలకు సంబంధించిన వీడియోలను ముందస్తు అనుమతి లేకుండా పోస్ట్ చేయడం, ఎడిట్ చేయడం, డౌన్‌లోడ్ చేయడం, తిరిగి షేర్ చేయడం (రీ–పోస్ట్), మానిటైజ్ చేయడం నిషేధం. కోర్టు రికార్డింగ్‌లను అను మతి లేకుండా భద్రపరచడం లేదా ప్రసారం చేయడం కూడా నిబంధనల ఉల్లంఘనగా పరిగణించనుంది.

2


## అవసరమైతే మిమ్మల్ని కూడా వ్యతిరేకిస్తా.. రాహుల్ గాంధీతో జెన్ జీ నిరసనకారుడు ఇర్ఫాన్



జంతర్ మంతర్ వద్ద జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల్లో రాజ్యాంగ పీఠికను చదివి సోషల్ మీడియాలో వైరల్ అయిన వీధి వ్యాపారి మహ్మద్ ఇర్ఫాన్‌ను.. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కలిశారు. ఈ సందర్భంగా రాహుల్‌కు ఇర్ఫాన్ నేరుగా తన అభిప్రాయాలను వెల్లడించారు.

2

## జపాన్‌ను కుదిపేసిన మరో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ..



జపాన్‌ను భారీ భూకంపం మరోసారి కుదిపేసింది. 7.1 తీవ్రతతో భూ ప్రకంపనలు సంభవించడంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. జపాన్‌లోని దక్షిణ కుమామోటో ప్రిఫెక్చర్‌లో ఇవాళ (మంగళవారం) 7.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) తెలిపింది. భూకంపం తర్వాత సముద్రంలో 3.28 అడుగుల ఎత్తైన అలలు వచ్చే అవకాశం ఉందంటూ జేఎంఏ సునామీ హెచ్చరికలు జారీ చేసింది.

## ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో 'రైతునేస్తం' కీలక పాత్ర



రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు(మంగళవారం) రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు – శాస్త్రవేత్త – అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు.

వార్త 2లో

## తెలంగాణలో టీవీ అవార్డులపై మంత్రి కోమటిరెడ్డి కీలక భేటీ



2

తెలంగాణలో టీవీ అవార్డులకు శ్రీకారం చుట్టేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహించారు.

## ఆ విషయంలో రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు అవార్డులు ఇవ్వాలి



2

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణను దోచుకున్న ఇద్దరూ ఈరోజు ఢిల్లీలో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడంలో విజయవంతమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో విఫలమవడం వల్ల, తెలంగాణలో ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు తమ విద్యా భవిష్యత్తుపై అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## పదే పదే లీకేజీలు జరుగుతున్నా ఈ ప్రభుత్వం చోద్యం చూస్తోంది: గౌరవ్ గొగోయ్

**ఢిల్లీ:**

అనేక లీకేజీ కేసుల్లో నిందితులను ఈ ప్రభుత్వం బెయిలిచ్చిందని పార్లమెంట్ సభ్యుడు గౌరవ్ గొగోయ్ ఆరోపించారు. లీకేజీ కేసుల విచారణలో ప్రభుత్వం ఉదాసీన వైఖరి ప్రదర్శించిందని అన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరిగాయి. నీట్ పేపర్ లీకేజీ విషయంపై లోక్ సభలో ఆయన మాట్లాడారు. 2024 నీట్ లీకేజీ నిందితుల్లో 44 మందికి బెయిల్ ఇచ్చారని, నీట్ లీకేజీతో 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రధాని నరేంద్ర మోడీ కనీసం స్పందించలేదని, ఇప్పుడు టాస్క్ ఫోర్స్ వేశామని ప్రధాని ఇన్ స్టా రీల్ ద్వారా చెప్పారని విమర్శించారు. రెండేళ్ల క్రితం కూడా నిపుణుల కమిటీ వేశారు కదా! దానిపై ఏం చేశారు? అని గౌరవ్ గంగోయ్ ప్రశ్నించారు. పదేపదే లీకేజీలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉండిపోయిందని, పదే పదే లీకేజీలు జరుగుతున్నా ఎన్డిఎ ఛైర్మన్ ను ఎందుకు తొలగించలేదు? అని ప్రశ్నించారు. ఉన్నప్పుడూ ఆరోపణలు వచ్చాయని అన్నారు. బాధ్యుడైన ధర్మేంద్ర ప్రధాన్ ను లోక్ సభకు ఆహ్వానించారని మండిపడ్డారు.



# కోర్టు వీడియోలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

## అనుమతి లేకుండా పోస్టు చేస్తే చర్యలు

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

కోర్టు విచారణల వీడియోలపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు వీడియోలను అనుమతి లేకుండా సోషల్ మీడియా, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రసారం చేయడంపై కఠిన ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. కోర్టు విచారణలకు సంబంధించిన వీడియోలను ముందస్తు అనుమతి లేకుండా పోస్ట్ చేయడం, ఎడిట్ చేయడం, డౌన్‌లోడ్ చేయడం, తిరిగి షేర్ చేయడం (రీ–పోస్ట్), మానిటైజ్ చేయడం నిషేధం. కోర్టు రికార్డింగ్‌లను అనుమతి లేకుండా భద్రపరచడం లేదా ప్రసారం చేయడం కూడా నిబంధనల ఉల్లంఘనగా పరిగణించనుంది.అయితే, మీడియా సంస్థలకు మాత్రం కోర్టు కేసులపై రిపోర్టింగ్ చేయడంపై ఎలాంటి ఆంక్షలు ఉండవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన వార్తా సంస్థల రిపోర్టింగ్ హక్కులకు ఎలాంటి భంగం కలగదని పేర్కొంది. కోర్టు విచారణలకు సంబంధించిన వార్తలను మీడియా సంస్థలు యథావిధిగా ప్రజలకు అందించవచ్చని తెలిపింది.

# అవసరమైతే మిమ్మల్ని కూడా వ్యతిరేకిస్తా.. రాహుల్ గాంధీతో జెన్ జీ నిరసనకారుడు ఇర్ఫాన్

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

జంతర్ మంతర్ వద్ద జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల్లో రాజ్యాంగ పీఠికను చదివి సోషల్ మీడియాలో వైరల్ అయిన వీధి వ్యాపారి మహ్మద్ ఇర్ఫాన్‌ను.. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కలిశారు. ఈ సందర్భంగా రాహుల్‌కు ఇర్ఫాన్ నేరుగా తన అభిప్రాయాలను వెల్లడించారు. భవిష్యత్తులో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే ఆయనకు వ్యతిరేకంగా కూడా ఉద్యమం చేస్తానని స్పష్టం చేశారు.తాను ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిని కాదని, దేశ ప్రయోజనాలే తనకు ముఖ్యమని ఇర్ఫాన్ తెలిపారు. వలస కార్మికులు, రోజువారీ కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాహుల్‌ను కోరినట్లు చెప్పారు. దేశంలో అందరికీ కనీస సౌకర్యాలు అందాలని, ఎవరూ వెనుకబడిపోకూడదని అభిప్రాయపడ్డారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోన్న రోజువారీ కూలీలు ఆర్థికంగా, మానసిక ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇర్ఫాన్ ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కనీస వేతనం రూ.18 వేలుగా ఉన్నప్పటికీ, చాలామంది కార్మికులు 10–11 గంటలు పనిచేసి కూడా రూ.13–14 వేలే పొందుతున్నారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలోని లోపాలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పదో తరగతి, ఇంటర్‌కు ముందే చదువు మానేస్తున్న విద్యార్థుల సంఖ్య పెరిగిపోతోందని, ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల విద్య వంటి అవకాశాలు పేదలకు పూర్తిస్థాయిలో అందడం లేదని తెలిపారు.

### రాహుల్ పెళ్లిపై సరదా సంభాషణ

రాహుల్‌తో మాట్లాడుతుండగా ప్రియాంక గాంధీ ఫోన్ చేసిన విషయాన్ని కూడా ఇర్ఫాన్ వెల్లడించారు. రాహుల్‌ను పెళ్లి చేసుకోమ్మని తన తరఫున చెప్పాలని ప్రియాంక కోరగా, తాను మాత్రం రాహుల్ పెళ్లి చేసుకోకపోవడమే మంచిదని సరదాగా చెప్పినట్లు వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడంపై కూడా ఇర్ఫాన్ స్పందించారు. ప్రధానిని కలవడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసుల నిర్లక్ష్యాన్ని ప్రస్తావించాలని ఉందని చెప్పారు. తమ ప్రాంతంలో చిన్న పిల్లలకే డ్రగ్స్ ఎక్కడ దొరుకుతాయో తెలుసని, కానీ పోలీసులకు మాత్రం తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉందని వ్యాఖ్యానించారు.

# జపాన్‌ను కుదిపేసిన మరో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు జారీ..

టోక్యో: అన్వేషనేత్రం ప్రతినిధి

జపాన్‌ను భారీ భూకంపం మరోసారి కుదిపేసింది. 7.1 తీవ్రతతో భూ ప్రకంపనలు సంభవించడంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. జపాన్‌లోని దక్షిణ కుమామోటో ప్రిఫెక్చర్‌లో ఇవాళ (మంగళవారం) 7.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) తెలిపింది. భూకంపం తర్వాత సముద్రంలో 3.28 అడుగుల ఎత్తైన అలలు వచ్చే అవకాశం ఉందంటూ జేఎంఏ సునామీ హెచ్చరికలు జారీ చేసింది.మరోవైపు, దక్షిణ క్యుషు ద్వీపంలోని కుమామోటో, నాగసాకి, కగోషిమా, ఫుక్యోకా, సాగా, ఓయిటా, మియాజాకి ప్రిఫెక్చర్‌లకు జపాన్ ప్రభుత్వం అత్యవసర భూకంప హెచ్చరికలను జారీ చేసింది. భూకంపం కారణంగా తమ హై–స్పీడ్ షింకన్సెన్ రైళ్లతో సహా పలు సర్వీసులను నిలిపివేసినట్లు రైల్ ఆపరేటర్ జేఆర్ క్యుషు తెలిపింది. అలాగే భూకంపం వల్ల సెందై, జెన్‌కై అణు విద్యుత్ కేంద్రాలకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదని క్యుషు ఎలక్ట్రిక్ పవర్ వెల్లడించింది. కాగా, భారీ భూకంపంతో ఒక్కసారిగా ఇళ్లన్నీ కదిలిపోయాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పలువురు ఇళ్ల నుంచి పరుగులు తీశారు.

# నేనెక్కడికీ పారిపోలేదు: ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి

హైదరాబాద్,

హైదరాబాద్ జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక ఆరోపణల అంశం సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తనను లైంగికంగా వేధించారంటూ ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై మహిళా ట్రైనీ ఐపీఎస్.. అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో లైంగిక ఆరోపణలపై ట్రైనీ ఖూ ఉదయ్ కృష్ణారెడ్డి స్పందించారు. తనపై వచ్చిన ఆరోపణలు ముమ్మాటికీ అవాస్తవమన్నారు. 'నేనెక్కడికీ పారిపోలేదు. సొంత ఊరు ఊళ్లపాలెంలోనే ఉన్నా' అని తెలిపారు.చట్టాల మీద నమ్మకం ఉందని.. పోలీసులకు పూర్తిగా సహకరిస్తానని ఉదయ్ కృష్ణారెడ్డి చెప్పారు. తన కోసం పోలీసులు వెతికినవి టెంపరరీ అడ్రస్‌లని అన్నారు. నాన్నమ్మ ఆరోగ్యం బాగోలేకపోవడంతో సొంతూరుకు వచ్చినట్లు చెప్పారు. త్వరలోనే విచారణాధికారులను కలిసి నిర్దోషినని నిరూపించుకుంటానని స్పష్టం చేశారు. ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ఎక్కువ మాట్లాడలేను అని ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లు

దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయి

విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి

దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు

కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్

లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి



పేపర్ లీక్‌లు అరికట్టేందుకే యాంటీ పేపర్ లీక్ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు. మంగళవారం యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఈ చట్టం ఒక మైలురాయిగా నిలుస్తుందని జితేంద్ర సింగ్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్ కోసం మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా పేపర్ లీక్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనూ ఆర్ఆర్‌బీ పేపర్ లీక్ అయ్యిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నోసార్లు పరీక్షా పత్రాలు లీకయ్యాయని మండిపడ్డారు. అయితే పరీక్షల నిర్వహణలో సంస్కరణలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. 2010లో చీూా ఏర్పాటు విజ్ఞప్తిని కాంగ్రెస్ పట్టించుకోలేదని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నీట్ పరీక్షా పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ల లీకులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. అందుకోసం 2024 నాటి ప్రవేశ పరీక్షల చట్ట సవరణ బిల్లును సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రవేశపెట్టారు. కానీ ఈ బిల్లును విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పైపై మెరుగుల కోసమే ఈ బిల్లును తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాయి.

# ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో 'రైతునేస్తం' కీలక పాత్ర:

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు(మంగళవారం) రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు – శాస్త్రవేత్త – అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు.ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్–నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

# తెలంగాణలో టీవీ అవార్డులపై మంత్రి కోమటిరెడ్డి కీలక భేటీ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో టీవీ అవార్డులకు శ్రీకారం చుట్టేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహించారు. అవార్డులకు పేరు, లోగో, కేటగిరీలకు సంబంధించిన అంశాలపై టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. అవార్డులకు ప్రత్యేక లోగో, పేరు, వివిధ కేటగిరీల రూపకల్పనపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించేలా అవార్డుల పేరు, లోగో ఉండాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం టెలివిజన్ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు.టీవీ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును పరిశీలిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అవార్డుల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీకి మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు.




# ఆ విషయంలో రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు అవార్డులు ఇవ్వాలి..ఎంపీ అర్వింద్ సెటైర్

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై ఎంపీ ధర్మపురి అరవింద్ స్పందించారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణను దోచుకున్న ఇద్దరూ ఈరోజు ఢిల్లీలో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయడంలో విజయవంతమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడంలో విఫలమవడం వల్ల, తెలంగాణలో ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు తమ విద్యా భవిష్యత్తుపై అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ఆర్థిక భారం కారణంగా వందలాది కళాశాలలు కూడా మూసివేతకి సిద్ధంగా ఉన్నాయని ఎంపీ అన్నారు. కాంగ్రెస్‌కు ముందు, బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. అవినీతిలో కూరుకుపోయిన కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి రుణభార ప్రాజెక్టులలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని కుమ్మరించిందని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా కే–కుటుంబం అపారమైన సంపదను కూడబెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు జెన్ జెడ్‌కు మద్దతుగా రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ మొసలి కన్నీళ్లు కార్చుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో అత్యధిక నిరుద్యోగ రేటు ఉన్న రెండు రాష్ట్రాలలో తెలంగాణ ఒకటని ఎంపీ అన్నారు. దాదాపు 13 ఏళ్లుగా ఉద్యోగాల క్యాలెండర్‌ను నిలిపివేసినందుకు రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు అవార్డులు ఇవ్వాలంటూ సెటైర్ విసిరారు. తెలంగాణకు ఇప్పుడు ఆర్థిక క్రమశిక్షణ, స్వచ్ఛమైన పాలన ఉన్న ప్రభుత్వం కావాలన్నారు. అందుకే తెలంగాణ.. బీజేపీకి సిద్ధంగా ఉందని గట్టిగా నమ్ముతున్నట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

# గిరిజనుల సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ వేడుకలు.. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ,అన్వేషనేత్రం :



మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన గిరిజనుల సంప్రదాయ పండుగ తీజ్ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దామరచర్ల మండలంలోని రాళ్లవాగు తండా, వచ్యా తండా గ్రామాలతో పాటు మిర్యాలగూడ మండలంలోని దుబ్బ తండా గ్రామంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై గిరిజన మహిళలు, యువతతో కలిసి సంప్రదాయ నృత్యాలు చేస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరిజనుల సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగ విశిష్టతను కొనియాడుతూ,వారి ఆచారాలు, సంస్కృతి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి, వారి సంస్కృతి పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.గిరిజనుల సంప్రదాయ పండుగలు వారి ఐక్యతకు, సంస్కృతికి ప్రతీకలని పేర్కొంటూ,ఇటువంటి వేడుకలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.వేడుకల్లో పాల్గొన్న గిరిజన మహిళలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి సంప్రదాయ స్వాగతం పలికి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు,మహిళలు,యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అన్వేషనేత్రం

# హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ గారిని కొనసాగించాలి -- ప్రజా ప్రయోజనాల కోసం ప్రజల మద్దతు అవసరం: గాదె శివ

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని నల్లచెరువు, బోయిన్ చెరువు, కాముని చెరువు, అల్లాపూర్ సున్నం చెరువు, అలాగే వసంతనగర్ డివిజన్‌లో గోపాలనగర్ ప్రాంతంలోని పార్కులు, ప్రభుత్వ భూములు మరియు ఇతర ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం హైడ్రా చేపట్టిన చర్యలు ప్రజా ప్రయోజనాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని నేను భావిస్తున్నానుప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం, చెరువులను కాపాడడం, ఆక్రమణలను తొలగించడం వంటి చర్యలు నగర పర్యావరణాన్ని, భావితరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొనసాగాలి. చెరువులు, పార్కులు మరియు ప్రజా స్థలాలు పరిరక్షించబడితేనే నగరాభివృద్ధి సమతుల్యంగా ఉంటుందిహైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ గారి విధుల విషయంలో



న్యాయపరమైన పరిణామాలు చోటుచేసుకోవడం పట్ల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజా ప్రయోజనాల కోసం సమర్థంగా పనిచేసే అధికారులను కొనసాగించడం నగర అభివృద్ధికి ఉపయోగకరమనే అభిప్రాయం చాలా మందిలో ఉందిహైదరాబాద్‌లో చెరువులు ఆక్రమణలకు గురికాకుండా, వర్షపు నీరు రోడ్లపై నిల్వ కాకుండా, డ్రైనేజ్ వ్యవస్థ మరింత మెరుగుపడేలా చేయడానికి సమర్థవంతమైన పరిపాలన అవసరం. ఆ దిశగా శ్రీ రంగనాథ్ గారు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని, ఆయనను హైడ్రా కమిషనర్‌గా కొనసాగించాలని సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరుతున్నాము. అలాగే, ఈ అంశంపై ప్రజలు తమ అభిప్రాయాలను చట్టబద్ధమైన, శాంతియుత ప్రజాస్వామ్య మార్గాల్లో వ్యక్తం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. న్యాయస్థానాల పట్ల మాకు సంపూర్ణ గౌరవం ఉంది. చట్టం, ప్రజా ప్రయోజనాలు మరియు వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయాలు తీసుకోబడతాయని విశ్వసిస్తున్నాము ప్రజా ఆస్తుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేసే ప్రతి ప్రభుత్వ అధికారికి సమాజం అండగా నిలబడాలని పిలుపునిస్తున్నాను

"శీబతీ'ం గాదె శివ
శివ జ్యోతి ఫౌండేషన్ చైర్మన్

# బిజెపి పార్టీలో చేరిన రిటైర్డ్ పోలీస్ అధికారి శంకర్ గౌడ్



**హుజూర్ నగర్ ప్రతినిధి:- జులై 28 అన్వేషనేత్రం**

సంఘ్ పరివార్ అనుబంధ సంస్థల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మంగళవారం స్థానిక గడ్డి రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది. కాగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, బిజెపి నల్లగొండ పార్లమెంటరీ కో కన్వీనర్ మన్మథరెడ్డి సమక్షంలో రిటైర్డ్ పోలీస్ అధికారి నారగోని శంకర్ గౌడ్ భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ కు వారు బిజెపి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై బిజెపిలో చేరినట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 502 అడ్మిషన్లు..

## అధ్యాపక బృందం సమిష్టి కృషికి ప్రిన్సిపాల్ అభినందనలు..

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :28 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం ప్రవేశాల్లో 502 అడ్మిషన్లు నమోదు కావడం హర్షణీయమని కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. అందరి సమిష్టి కృషి ఫలితంగానే 500కు పైగా అడ్మిషన్లు సాధ్యమయ్యాయని ఆయన



పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఇంకా ప్రవేశాలు కొనసాగుతున్నాయని, జూలై 31వ తేదీలోపు మొదటి సంవత్సరం అడ్మిషన్లు పొందేందుకు అవకాశం ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కువ నీటితో ఎక్కువ లాభం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## ప్రత్యామ్నాయ పంటలే రైతులకు శ్రీరామరక్ష









**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై: 28 ( అన్వేషనేత్రం ):**

వర్షాభావ పరిస్థితులు మరియు ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాగునీటి కొరత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, కాబట్టి రైతులు సాంప్రదాయ వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల వైపు మళ్లాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. నడిగూడెంలో నిర్వహించిన 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఆయన గ్రామానికి చెందిన రైతులు దున్న రవి, రమణ తమ పొలాల్లో సాగు చేసిన సొరకాయ, బీరకాయ, కీర దోసకాయ తోటలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. తక్కువ నీటితో అధిక దిగుబడి సాధిస్తున్న రైతు నైపుణ్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

?వరి సాగుకు నీటి వినియోగం ఎక్కువ

?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఒక ఎకరం వరి సాగుకు ఏకంగా 45 నుంచి 55 లక్షల లీటర్ల నీరు అవసరమవుతుందని, అదే పత్తికి 25 లక్షల లీటర్లు, ఇతర ఆరుతడి పంటలకు ఇంకా తక్కువ నీరు సరిపోతుందని వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగర్ కాలువల ద్వారా సాగునీరు రావడం కష్టమని, ఉన్న అరకొర నీటితో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడమే శ్రేయస్కరమని స్పష్టం చేశారు.

?కూరగాయలు, ఆయిల్ పామ్ సాగుతో స్థిరమైన ఆదాయం

?రైతులకు నిలకడైన ఆదాయం అందించేందుకు కూరగాయల సాగు, ఆయిల్ పామ్ తోటలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ తిరుపతమ్మ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి తహసిల్దార్ మంగ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎడిఎ జ్ఞానేశ్వరి, ప్రశాంతి, ఎంఏవో మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

?

# కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా డా. కొమరం లక్ష్మణరావుకు విశిష్ట సత్కారం

**రైతు నేస్తం" 100వ ఎపిసోడ్ విజయోత్సవంలో ఉత్తమ అధికారిగా గుర్తింపు**

**రైతులకు సాంకేతిక సేవలకు రాష్ట్ర వ్యవసాయ ప్రశంసలు**

**జిల్లా వ్యవసాయ అధికారి చేతుల మీదుగా సన్మానం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో,**

మణుగూరు జూలై 28 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు నేస్తం" కార్యక్రమం విజయవంతంగా 100వ ఎపిసోడ్ పూర్తి చేసుకున్న సందర్భంగా, కార్యక్రమంలో అన్ని ఎపిసోడ్లలో చురుకుగా పాల్గొని రైతులకు నాణ్యమైన సాంకేతిక సేవలు అందించిన ఉత్తమ అధికారులు, రైతులను ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా



మణుగూరు వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణరావు ఉత్తమ అధికారిగా ఎంపికై, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు చేతుల మీదుగా ఘన సత్కారం అందుకున్నారు. డా. కొమరం లక్ష్మణరావు "రైతు నేస్తం" కార్యక్రమంలోని ప్రతి ఎపిసోడ్‌లో చురుకుగా పాల్గొంటూ రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంటల యాజమాన్య విధానాలు, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తూ విశేష సేవలు అందించారు. రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై మార్గనిర్దేశం చేయడంలో ఆయన చేసిన కృషిని గుర్తించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ ఈ గౌరవాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేసే వ్యవసాయ అధికారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రైతు నేస్తం వంటి కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులు తీసుకురావడంలో అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.డా. కొమరం లక్ష్మణరావుకు లభించిన ఈ అరుదైన గౌరవంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, సహోద్యోగులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించి వ్యవసాయ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని అన్నారు.

# కొత్తగూడెంలో 'దా న్యూస్' మ్యాగజైన్ ఆవిష్కరణ

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ఆవిష్కరణ**


**జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ,**

కొత్తగూడెం జూలై 28 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈ రోజు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా 'దా న్యూస్' మ్యాగజైన్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా థా మ్యాగజైన్ జిల్లా కరస్పాండెంట్ నక్క శ్రీనివాస్ కి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు నిజాయితీతో కూడిన వార్తలను అందిస్తూ సమాజ అభివృద్ధికి మీడియా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దా న్యూస్ మ్యాగజైన్ కరస్పాండెంట్ నక్క వాసు, అన్వేషనేత్రం జిల్లా బ్యూరో సత్యనారాయణ, వార్త తరంగాలు జిల్లా బ్యూరో రత్నకుమార్, తెలంగాణ చౌరస్తా జిల్లా బ్యూరో రిషి, మీడియా టుడే రిపోర్టర్ వినోద్ అక్షిత రిపోర్టర్, సతీష్ తో పాటు పలువురు పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న జర్నలిస్టులు మ్యాగజైన్ మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే వార్తలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.



**ప్రతినిత్యం ప్రజల పక్షం...సమస్య ఏదైనా ఒక్క ఫోన్ కాల్ కి స్పందించే గుణం..పుష్కర కాలం పైగా ఈ గడ్డ కి సేవ....సామాన్యులకి అందుబాటులో ఉండే నాయకుడు...పేద వర్గాలు ప్రేమించే సేవకుడు ఏు.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నయ్య**






RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# అసలు సమస్య ఎక్కడ ఉన్నట్లు?




జంతర్‌మంతర్ వద్ద ఆందోళన మొదలుపెట్టిన వెంటనే గాని ప్రభుత్వం త్వరపడి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. కాని, ప్రధాని మోడీ బృందానికి ఎవరూ ఏమీ చేయలేరన్న ధీమా ఎవరెస్టు స్థాయికి పెరిగి పోయింది. వరుసగా గెలుస్తున్నారు, అందరినీ చీల్చుతున్నారు, ప్రజలను మతతత్వ నినాదాలతో పంచేంద్రియాలను భ్రమపెడుతున్నారు, విదేశాంగ విజయాలంటూ మైమరపింపజేస్తున్నారు, 2014లో గుజరాత్ మోడల్ అంటూ తప్పుదారి పట్టించగలిగినట్లే, భారత అభివృద్ధితో మొత్తం ప్రపంచానికే కళ్లు చెదిరిపోతున్నాయని హోరెత్తించగలుగుతున్నారు.

ఇంకా కావలసిందేమిటి? నీట్ తదితర పరీక్షల విషయంలో జవాబుదారీతో పనేమున్నది? కాక్‌రోచ్‌లను ఎందుకు అణచివేయగూడదు? వారు గాని, దేశ ప్రజలు గాని చేయగలదేమిటి? గత 12 సంవత్సరాలలో ఎన్నెన్ని ఉద్యమాలను విజయవంతంగా అణచివేయలేదు గనుక? కాని, అధికారపక్షం దురదృష్టవశాత్తు ఈసారి పరిస్థితి వికటిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. అది చాలదన్నట్లు పరిపాలన సరిగా సాగదు. అది చాలదన్నట్లు కళ్లముందే తప్పులు వరుసగా జరుగుతున్నా అరికట్టరు. అది చాలదన్నట్లు నిరసన ఆందోళనలతో సవ్యంగా వ్యవహరించరు. అది చాలదన్నదన్నట్లు అవే తప్పులు మళ్లీ మళ్లీ చేస్తుంటారు. జంతర్‌మంతర్‌లు దేశమంతటా తరచు జరుగుతూనే ఉంటాయి. అనేక ఇతర దేశాలలో కూడా. అయినా పాలకులు ఎక్కడ ఏమీ నేర్వరు. సమస్య ఉన్నది వారి విధానాలలో, నిజాయితీలో. ఇపుడు లెక్కలలోకి వస్తున్నది గత పదేళ్లలో మొత్తం 152 ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని. అనగా కేంద్రంలోని ప్రస్తుత ఎన్‌డిఎ కాలంలో అని. ఆ సంఖ్య దానికదే దిగ్భ్రమ గొలిపే విషయం. ఆ 152 బ్రేక్ అప్ ఏమిటో తెలియదు. అవన్నీ నీట్ వలెనే పోటీ పరీక్షల ఫలితాలా? ఉద్యోగ పరీక్షలు కూడానా? సాధారణ సంవత్సర పరీక్షలూ చేరి ఉన్నాయా? కేంద్రస్థాయి లెక్కలు మాత్రమేనా? లేక వివిధ రాష్ట్రాలలోని బిజెపి ప్రభుత్వాలను కూడా కలిపారా? తెలియదు. అదట్లుంచి, ఒకవైపు నుంచి ఉద్యమకారులు, ప్రతిపక్షాలు ఈ 152 లెక్క చెప్తుండగా, కేంద్ర మంత్రి జె.పి. నడ్డా 22వ తేదీన, ప్రశ్నాపత్రాలు లీక్ కావటం ప్రతిపక్షాలు అధికారంలోగల రాష్ట్రాలలో సైతం జరిగిందని ఒక జాబితా చదివారు. బాగున్నది. ఇరువురు కూడా నిజమే కావచ్చు. దేశప్రజలు ఇతరత్రా కూడా ఈ లీకేజీ వార్తలను ఎప్పటినుంచో చూస్తూనే ఉన్నారు. మరి ఇటువంటి 'తూతూమైమై' పరస్పర నిందలు సమస్యను పరిష్కరించట మేమైనా జరుగుతున్నదా? ప్రస్తుత నీట్ విషయమే చూద్దాము. సమస్య తలెత్తి నెలలు గడుస్తున్నది. అది వెలుగులోకి వచ్చినపుడు కేంద్ర ప్రభుత్వం, దానినసలు పేపర్ లీక్ అనలేమని, ఏవో కొన్ని ప్రశ్నలు, ఏవో కొన్ని గెస్ పేపర్లతో పోలి ఉన్నాయి మాత్రమే అని వాదించింది. వివరాలు బయటకు రావటం మొదలుకాగా ఆ వాదన సరికాదని తేలింది. ఆ గెస్ పేపర్లన్నవి దేశంలో ఎక్కడనుంచి వచ్చాయి? వాటిని తయారు చేసిందెవరు? గెస్ పేపరు గాక అసలు ప్రశ్నాపత్రాలు తయారు చేసిందెవరు? ఈ దర్యాప్తులోకి వెళ్లగా బయటపడింది, రెండు పనులు చేసిందీ పుణెలోని అధ్యాపకులే. వారిద్దరో ముగ్గురో తమ ఇళ్లలోనే కోచింగ్ సెంటర్లు నడుపుతున్నారు. వ్యవహారం ఒక కుంభకోణంగా మారి విమర్శలు చెలరేగటంతో ఆ టీచర్లను పట్టుకుని కేసులు పెట్టారు. జై జవాను..జై భారత్ ాాంజవతీఅంవవఎవత్ ఇది కూడా బాగున్నది. కాని మరొక ప్రశ్నకు ఇప్పటికీ జవాబు లేదు. నీట్ ప్రశ్నాపత్రాలు తయారీ బాధ్యతను వారికి అప్పగించిందెవరు? అట్లా అప్పగించినపుడు ఆ టీచర్లు తమ ఇళ్లలో కోచింగ్ సెంటర్లు నడుపుతున్న సంగతి తెలియదా? వారు కోచింగ్ ఇస్తున్నది నీట్‌తో సంబంధం లేని చరిత్ర భూగోళాల వంటి సబ్జెక్టులు అయితే వేరు. కాని సంబంధం గలవి అయినపుడు బాధ్యతను వారికి ఎట్లా అప్పగించినట్లు? వారికి ఈ బాధ్యతను అప్పగించిన వారిది ప్రాథమిక దోషం అయినట్లు కనిపిస్తూనే ఉన్నపుడు వారిని దోషులు చేయనిది ఎందుకు? వారు గాని, వీరుగాని, వీరందరి వెనుక మరెవరి పూనిక అయినా ఉన్నట్లయితే వారిపైగాని చర్యలేమిటి? తీగను లాగితే కదలగల డొంక ఇంకా ఉంటుంది. ఒకటి కాదు, అనేక డొంకలు. ఈ మాట వాదన కోసం అంటున్నది కాదు. పైన ప్రస్తావించిన లెక్క ప్రకారం లీకైన పేపర్లు 152. అనగా 152 డొంకలన్న మాట. గమనించవలసిన మరొక విషయమేమంటే, వీటన్నింటిలో ఇంతవరకు ఏఒక్క కేసులోనూ దోషులను శిక్షించలేదు. ఒకవేళ విచారణలు, కేసులు, శిక్షలు జరిగి ఉంటే అది వేరుగా ఉండేది. ప్రస్తుత నీట్‌నే చూడండి. కేంద్రప్రభుత్వం 10, 11 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్తున్నది. ఏమి చర్యలవి? ఉన్నచోట్లనుంచి ఇతర చోట్లకు బదిలీలు మాత్రమేనని, అవి ఎట్లా చర్యలవుతాయని ఉద్యమకారులు ప్రశ్నస్తున్నారు. ప్రభుత్వం నుంచి సమాధానం లేదు. 20 లక్షలకుపైగా అభ్యర్థులను, వారి కుటుంబాలను క్షోభకు గురిచేసి, దేశ ప్రజలందరినీ ఆందోళన పరుస్తూ, ప్రభుత్వ విశ్వసనీయతను అనుమానాస్పదం చేస్తున్న కేసులో, దోషులనే వారిని కేవలం బదిలీ చేసి కాపాడవలసిన అవసరమేమిటి?


# ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

**న్యూఢిల్లీ :**

అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ. 83.5 కోట్ల నుండి రూ. 119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.

## తప్పుగా విక్రయించడం..

తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



# సెల్ఫ్ డ్రైవింగ్ ఆటో

## స్వయంగతి పేరిట ప్రవేశపెట్టిన ఒమెగా సీకి మొబిలిటీ

**న్యూఢిల్లీ :**

సెల్ఫ్ డ్రైవింగ్‌తో ఎలక్ట్రిక్ ఆటో వచ్చేసింది. దీనిని డ్రైవ్ చేయడానికి ఇక డ్రైవర్లు అవసరం లేదు. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది. స్వయంగతి ఆటో.. 10.3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు.

ఇందులో కంపెనీ ఇవి ప్లాట్‌ఫాంతో పాటు ఎఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జిపిఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదరు నారాంగ్ తెలిపారు. 'ఎఐ, లైడార్, ఆటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం' అని తెలిపారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక


**బిజినెస్..**

# భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

**న్యూఢిల్లీ :**

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిఒ) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్థంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్థంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది. అయితే స్థిరమైన దేశీయ డిమాండ్, సేవారంగ ఎగుమతులు సుంకాల ప్రభావాన్ని కాస్త తగ్గించొచ్చని నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం, జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం కలిసొస్తుందని తెలిపింది. ఇక, బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 4.4 శాతం. అయితే అప్పుడు జిఎస్‌టి కోతలను అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కోతలతో పన్ను ఆదాయం కొంతమేర తగ్గి, ద్రవ్యలోటు పెరిగేందుకు కారణమవుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.






విలువల శిఖరం.. ఉత్తమ పార్లమెంటేరియన్.. తెలంగాణ ఏర్పాటును సుసాధ్యం చేసిన రాజనీతిజ్ఞుడు, కల్వకుర్తి ముద్దుబిడ్డ మాజీ కేంద్ర మంత్రివర్యులు స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాము.

వీణ ఇంతియాజ్ అలీ
నల్లగొండ మాజీ కోవన్సలర్
జిల్లా కాంగ్రెస్ నాయకులు

## కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి గారి వర్ధంతిసందర్బంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించిన .చింతల నిర్మలారెడ్డి

### తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్




ప్రెసిడెంట్ మాట్లాడుతూ నిరాడంబర రాజకీయ నాయకుడిగా, అసాధారణ వాగ్ధాటితో కూడిన పార్లమెంటేరియన్‌గా, ప్రజాస్వామ్య విలువలకు అంకితభావంతో సేవలందించిన నాయకుడిగా జైపాల్ రెడ్డి గారు చిరస్థాయిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరడంలో కీలక పాత్ర పోషించిన జైపాల్ రెడ్డి గారు, కేంద్ర మంత్రిగా వివిధ శాఖల్లో ఆయన అందించిన సేవలు, దేశాభివృద్ధి పట్ల చూపిన నిబద్ధత, ప్రజా సమస్యలపై ఆయనకున్న లోతైన అవగాహన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజాసేవా స్ఫూర్తి, రాజకీయ విలువలు, ప్రజాహితానికి అంకితమైన వారి జీవితం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు

చింతల నిర్మలారెడ్డి
తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

**బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ బద్రబోయిన సైదులు**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :28 ( అన్వేషనేత్రం ):**

రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి పదవి ఖాళీగా ఉండటం వల్ల విద్యారంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, వెంటనే పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ బద్రబోయిన సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంతో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, ఉపాధ్యాయ నియామకాలు వంటి కీలక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఇప్పటికీ ఏకరూప దుస్తులు పంపిణీ చేయలేదని, నిరుద్యోగ యువత కోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధిక శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు ప్రభుత్వ విద్యపైనే ఆధారపడి ఉన్నారని, వారి భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు.ప్రభుత్వం వారం రోజుల్లో తమ డిమాండ్లను పరిష్కరించకపోతే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బైరోజు మదనాచారి, నాయకులు ముత్యం నాగేంద్రబాబు, కృష్ణ, కూరాకుల శ్యామ్ పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర టెలివిజన్ అవార్డులకు రూపురేఖలు.. పి.వి. పేరుతో ప్రత్యేక వారసత్వ పురస్కారానికి ప్రతిపాదన.. మంత్రి కోమటిరెడ్డి





**నల్లగొండ, జులై 28 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ టెలివిజన్ రంగంలోని ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రతిష్ఠాత్మక తెలంగాణ రాష్ట్ర టెలివిజన్ అవార్డులు (టీజీఎస్‌టీఏ) అందజేయనుంది. ఈ అవార్డుల నిర్వహణ విధివిధానాలు, చిహ్నం (లోగో), పురస్కార విభాగాల రూపకల్పనపై రాష్ట్ర సచివాలయంలో కమిటీ సభ్యులతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మ, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా అవార్డుల రూపకల్పన ఉండాలని అధికారులకు సూచించారు. విజేతల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, విశ్వసనీయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెలివిజన్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు వార్తా ఛానళ్ల వ్యాఖ్యాతలు, కార్యక్రమ సమర్పకులకు కూడా ప్రత్యేక గుర్తింపు లభించేలా పురస్కార విభాగాలను రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా, బహుభాషా కోవిదుడు, మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు పేరుతో ప్రత్యేక వారసత్వ పురస్కారం ఏర్పాటు చేసే అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో చర్చించి త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

# మున్సిపాలిటీలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినమున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి



**నేరేడుచర్ల జూలై 28 అన్వేషనేత్రం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపడుతున్నవన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు మరియు ఎనిమిదో వార్డులో మున్సిపాలిటీ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షులుగా తన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ హరితహారం లక్ష సాధనలో భాగంగా వివిధ రకాల మొక్కలను నాటడంతోపాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రజలు తమ ఇంటి ఆవరణంలో, విద్యాసంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, విస్తృతంగా మొక్కలు నాటి వాటిని రక్షించాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడు బాధ్యత అని మొక్కలు పెంపకం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చిన్నబోయిన నాగరాజు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కౌన్సిలర్ తాళ్ల లావణ్య, సురేష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ్ సైదులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







ఈరోజు రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గంలో గల సరూర్నగర్ డివిజన్ (33) అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ా×= ప్రోగ్రాం ఇంచార్జ్ క్యారగారి శ్రీధర్ గారు కలిసి డివిజన్లో ఉన్న 30 బూతుల దీూా లను మరియు దీూా లతో కలిసి డివిజన్లో జరుగుతున్న ా×= ప్రోగ్రాం గల్లి గల్లి తిరిగి దీూా లతో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రోగ్రాం ని మరింత రువ్వడి పెంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో ఉన్న దీూా లు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు అమ్మకాలపైన శ్వేత పత్రం విడుదల చేయాలి

**వట్టే జానయ్య పై అక్రమ కేసులు పెట్టడం అగ్రవర్ణ కులాల అక్కస్సు**

**టిఆర్పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :28 ( అన్వేషనేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రముఖులు భారత ఆహార సంస్థను వ్యాపార సంస్థగా మలచి తద్వారా డబ్బులు సంపాదిస్తున్నారని దాన్ని అడ్డం పెట్టుకొని పెద్ద ఎత్తున దందా నడుస్తున్నదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య ధ్వజమెత్తారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలోని వజ్రా రైస్ ఇండస్ట్రీలో ఇవ్వవలసిన దాన్ని తక్కువగా ఉందని ఆరోపిస్తూ వట్టే జానయ్య యాదవ్ పైన నీలాప నిందలు వేస్తు అగ్రకులాల ప్రదర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశాలపై వివరణ ఇచ్చినందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భారత ఆహార సంస్థ లాభాపేక్ష లేకుండా నడపవలసిన సంస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం దాన్యం కొనుగోలు చేసి తమ దగ్గర దాచుకోవడానికి స్థలం లేక అడ్డగోలుగా మిల్లుల వద్ద డంపు చేసి తిరిగి బియ్యం తీసుకునే సమయంలో పద్ధతి ప్రకారం ఇవ్వాలని ప్రభుత్వం మాట్లాడటం అన్యాయమని అన్నారు. ధాన్యం మూడు సంవత్సరాల తర్వాత ఎంత తరుగు పోతుందో ఒక్కసారి కూడా ఈ ప్రభుత్వం గమనించదని, మిల్లర్లను బెదిరించి కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆయన ఆరోపించారు. గోదాంలలో స్థలం లేకపోవడం వలన మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇస్తున్నారని అన్నారు. వట్టె జానయ్య యాదవ్ పై జరిగే దాడిని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఖండిస్తుందని ఎక్కడికక్కడ ప్రభుత్వ అధికారులకు విన్నవించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, ఆవుల అంజయ్య,బొల్లె సైదులు, కోల కరుణాకర్, నెలచర్ల మధు ప్రజాపతి, పాల్గొన్నారు.

# గ్రామాలకు శాశ్వత ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ, జులై 28 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేలా వినూత్న ఆలోచనలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. గ్రామాలకు స్థిరమైన ఆదాయం సమకూరే ప్రణాళికల రూపకల్పనతో పాటు జల సంరక్షణ, పరిశుభ్రత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. మంగళవారం నల్గొండ మండల పరిషత్ కార్యాలయంలో వి.బి.జీ--రాం-జీ, జలసిరి పనులపై గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, సాంకేతిక సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. వి.బి.జీ--రాం-జీ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంకుడు గుంతలు, ఊటకుంటలు నిర్మించి ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా జల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలతో చర్చించి స్థానిక అవసరాలను గుర్తించి, వాటి అమలుపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు కేవలం పత్తి పంటకే పరిమితం కాకుండా కందులు, పెసర్లు, సజ్జలు, కొర్రలు వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా నియంత్రించాలని, అపరిశుభ్రత కారణంగా జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పరిశుభ్రతను అలవాటుగా మార్చుకోవడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి విక్రయిస్తే గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని చెప్పారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం



ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామ అభివృద్ధికి తాము చేస్తున్న కృషిని సమీక్షించుకోవాలని సూచించారు. రైతులను ప్రోత్సహిస్తూ ఆహార పదార్థాల ప్రాసెసింగ్ కేంద్రాలు, నిల్వ గోదాములు, శీతల నిల్వ కేంద్రాల ఏర్పాటు వంటి మౌలిక వసతులు కల్పిస్తే గ్రామాలకు ఆదాయ వనరులు పెరిగి ఆర్థికంగా మరింత బలోపేతం అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, మండల అభివృద్ధి అధికారి యాకూబ్ నాయక్, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.



# కట్టంగూర్ పోలీస్‌స్టేషన్ ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ.. పెండింగ్ కేసుల త్వరిత పరిష్కారానికి ఆదేశాలు



ఈరోజు జరిగిన నల్గొండ టౌన్ హెబ్రోను చర్చి సంబంధించిన మౌంట్ గేరీజిము కొండ ప్రేయర్ హౌస్ నల్గొండ జిల్లా దైవ సేవకులు గా బ్రదర్ బుర్రి జాకోబ్ గారు సేవకురాలు రేచల్ గారికి 5 ఇయర్స్ నల్గొండ ఉమ్మడి జిల్లాలోని దైవ సేవ చేసి ఈరోజు ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ కి ట్రాన్సఫర్ అవుతున్న సందర్భంగా హెబ్రోన్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ అశోక్ గాబ్రియల్ గారు, సన్మానం చేసినరూ ఈ సందర్భంగా చర్చి సభ్యులు పెద్దలు పోలే డేవిడ్ , వీ, లక్ష్మయ్య , ఊా ప్రవీణ్, పోలీస్ సంజీవ , మిద్దె సంజీవయ్య, సుధాకర్ సమూయేలు , మలాకి , విజయ్ కుమార్ , జోసెఫ్, నరేష్ దైవ సేవకులు పాల్ గారు కృపాదానం , నవీన్ , అనిల్ పాల్ , ఆనంద్ గారు సిస్టర్స్ పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు వీడ్కోలు పలికినారు..




ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ శ్రీ జైపాల్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా "స్ఫూర్తి స్థల్" వద్ద నివాళులర్పించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి గారు ,ఎమ్మెల్యే కుందూరు జయవీర్ గారు .




రాజకీయ విలువలకు వైతాళికుడు, మాజీ కేంద్ర మంత్రివర్యులు, ఉత్తమ పార్లమెంటేరియన్ శ్రీ సూదీని జైపాల్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికీ ఘన నివాళులు.
సుదీనిజైపాలరెడ్డి కండోలెన్సెస్ ఎక్సమినిస్టర్ భేష్టపార్లమెంటేరియన్ తెలంగాణ




ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి గాంధీ భవన్ లో ప్రతి బుధవారం జరిగే "ప్రజలతో ముఖాముఖి" కార్యక్రమంలో
గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి, చేనేత శాఖల మంత్రివర్యులు పాల్గొననున్నారు.
గాంధీ భవన్, హైదరాబాద్.
బుధవారం 29-07-2026
ఉదయం గం.11:00 ల నుండి మధ్యాహ్నం గం.01:00 ల వరకు.



**నల్లగొండ, జూలై 28 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నల్గొండ జిల్లా కట్టంగూర్ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా పోలీసు అధికారి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని నమోదులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, నిఘా దృశ్యగ్రహణ పరికరాల పనితీరు, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, బెయిల్‌పై ఉన్న నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. అతివేగంగా వాహనాలు నడిపేవారు, మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారు, హెల్మెట్, సీటుబెల్ట్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమాలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలని చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సున్నితంగా స్వీకరించి, చట్టపరమైన చర్యలను వేగంగా అమలు చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిశుభ్రత, నమోదుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే తీరుపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ, అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మహిళలకు 40 శాతం ప్రాధాన్యం.. యువతే దేశ భవిష్యత్తు: ఈడ శేషగిరిరావు

**నల్లగొండ, జూలై 28 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్, శాసనసభ ఎన్నికల్లో ఆదార్ పార్టీ తరఫున అభ్యర్థులను




బరిలోకి దింపనున్నట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఈడ శేషగిరిరావు ప్రకటించారు. నల్గొండ పట్టణంలోని గాంధీనగర్ యాదవ్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన జిల్లా పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో తమ పార్టీ మహిళలకు 40 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని నిర్ణయించిందని తెలిపారు. యువతకు రాజకీయాల్లో తగిన అవకాశాలు కల్పించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రం, దేశ భవిష్యత్తును సానుకూల దిశగా నడిపించే ఆలోచన, శక్తి యువతలోనే ఉందని, ప్రతి రంగంలో యువత ముందంజలో నిలుస్తోందని అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబోజి బుడ్డయ్య, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ విభాగం అధ్యక్షుడు అలెం వెంకటేశ్వర్లు, నల్గొండ జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సైదులు, నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సంకినాల హరినాథ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎం.ఎం. గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటి కేశవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ గౌడ్, కొత్తగూడెం అధ్యక్షుడు ప్రేమ్, కోదాడ ఇన్‌చార్జి సైదులు, జనగామ జిల్లా అధ్యక్షుడు వేముల రమేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కుక్కల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.







కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అన్న సీతక్క అక్క కొండ సురేఖ అక్క సూర్య అన్న గుండు లక్ష్మణ్ వర్మ గారు ఆ మహనీయునికి ఘనంగా నివాళు లర్పించారు. నిరాడంబర రాజకీయ నాయకుడిగా, అసాధారణ వాగ్ధాటితో కూడిన పార్లమెంటేరియన్‌గా, ప్రజాస్వామ్య విలువలకు అంకితభావంతో సేవలందించిన నాయకుడిగా జైపాల్ రెడ్డి గారు చిరస్థాయిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరడంలో కీలక పాత్ర పోషించిన జైపాల్ రెడ్డి గారు, కేంద్ర మంత్రిగా వివిధ శాఖల్లో ఆయన అందించిన సేవలు, దేశాభివృద్ధి పట్ల చూపిన నిబద్ధత, ప్రజా సమస్యలపై ఆయనకున్న లోతైన అవగాహన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజాసేవా స్ఫూర్తి, రాజకీయ విలువలు, ప్రజాహితానికి అంకితమైన వారి జీవితం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలి - - డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హనుమకొండ జిల్లా వడ్డేపల్లి జూలై 28, 2026**

"ఓటు అనే ఆయుధాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు మనకు అందించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఈ అమూల్యమైన హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతతో వినియోగించుకోవాలి" అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అరవై వార్డు డివిజన్ పరిధిలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను డివిజన్ అధ్యక్షులు పున్నం మాజీ కార్పొరేటర్ నాగరాజు తో కలిసి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించి ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు.అలాగే బూత్ లెవల్ అధికారులు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నవీన్ సాజిద్ మీనా ప్రసాద్ స్వప్న కమల్ కిషోర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీవారి సేవలో గంగుల వెంకట్ రాజి రెడ్డి





తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీవారిని దర్శించుకున్న గంగుల వెంకట రాజి రెడ్డి తన జన్మదిన సందర్భంగా ఆ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు ఆయనతోపాటు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పున్నం జగన్మోహన్, పిట్ట వెంకట్, రెడ్డి శంబాల వెంకన్న, ఉన్నారు రాజిరెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ నా జన్మ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులకు కార్యకర్తలకు పార్టీ పెద్దలకు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు.పార్టీలో కష్టపడి పనిచేస్తున్న వారికి ఏదో ఒక రోజు అవకాశాలుంటాయని అన్నారు.రాజిరెడ్డి చెప్పారు.

# మీ పేరు నమోదైందో లేదో ఇలా చెక్ చేసుకోండి




ముఖ్యమైన తేదీలు.
మీ మొబైల్ లో ౫మీ యాప్ ఓపెన్ చేయండి.
.జుజ× అని టైప్ చేసి స్పేస్ ఇచ్చి జ్ఞూ×జ నంబర్ నమోదు చేయాలి.
ఆ మెసేజ్ ను 950 నంబర్ కి పంపియాలి.
మీ పేరు, సీరియల్ నెంబర్, జ్ఞూ×జ నంబర్ నియోజకవర్గ వివరాలు వస్తే మీ ౫×= ప్రకియ పూర్తి అయినట్టే.
వివరాలు రాకపోతే వెంటనే మీ దీూ ను సంప్రదించండి..
ఆగస్టు 3: దీూ హౌస్ విజిట్ ముగింపు.
ఆగస్టు 10: డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ విడుదల..
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్






# జైపాల్‌రెడ్డి ఆశయాలు చిరస్మరణీయం.. ప్రజాసేవలో ఆయన ఆదర్శం చిరకాలం నిలుస్తుంది: మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, జులై 28 (అన్వేషనేత్రం ప్రతినిధి):**



మాజీ కేంద్ర మంత్రి, అత్యుత్తమ పార్లమెంటేరియన్ పురస్కార గ్రహీత స్వర్గీయ జైపాల్‌రెడ్డి ఏడో వర్ధంతి సందర్భంగా నెక్లెస్‌రోడ్‌లోని పి.వి. నరసింహారావు మార్గ్‌లో ఉన్న ఆయన 'స్ఫూర్తి స్థల్' వద్ద రాష్ట్ర రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రులు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం



జైపాల్‌రెడ్డి దేశ రాజకీయాలకు, ప్రజాసేవకు అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, నేతి విద్యాసాగర్‌రావు, జూలకంటి రంగారెడ్డి తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో మేధస్సు, విలువలు, నిబద్ధతకు జైపాల్‌రెడ్డి ప్రతీకగా నిలిచారని అన్నారు. పదవులకు గౌరవాన్ని తీసుకొచ్చిన అరుదైన ప్రజానాయకుడు ఆయన అని కొనియాడారు. చిన్న వయసులోనే పోలియో బారిన పడినప్పటికీ అసాధారణ ఆత్మవిశ్వాసం, అపార మేధస్సు, అద్భుత వాక్పటిమతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యే, లోక్‌సభ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు, కేంద్ర మంత్రిగా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిందన్నారు. మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, చేవెళ్ల నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో సమర్థంగా వినిపించారని గుర్తుచేశారు. కేంద్ర సమాచార--ప్రసార, పెట్రోలియం, పట్టణాభివృద్ధి శాఖల మంత్రిగా ఆయన విశిష్ట సేవలందించారని తెలిపారు. దక్షిణ భారతదేశం నుంచి తొలి అత్యుత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం అందుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనమని అన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిష్పక్షపాత వైఖరి, విషయ పరిజ్ఞానం, ప్రజాస్వామ్య విలువల పట్ల అచంచల నిబద్ధతతో అందరి గౌరవాన్ని పొందారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థులు ఉండొచ్చు గానీ శత్రువులు ఉండకూడదనే సూత్రాన్ని తన జీవితంలో ఆచరించి చూపారని, అందుకే పలువురు ఆయనను 'అపర చాణక్యుడు'గా అభివర్ణించారని చెప్పారు. అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) కాలంలో సిద్ధాంతాల కోసం తన రాజకీయ భవిష్యత్తునే పణంగా పెట్టిన ధైర్యవంతుడిగా జైపాల్‌రెడ్డి నిలిచారని మంత్రి అన్నారు. పదవుల కోసం కాకుండా విలువల కోసం రాజకీయాలు చేయాలనే సందేశాన్ని తన జీవితంతో చాటిచెప్పారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఆకాంక్షను జాతీయ స్థాయిలో బలంగా వినిపించడంలో, రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో తన రాజకీయ అనుభవంతో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నల్లగొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ వంటి పట్టణాల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన అభివృద్ధి అనే విశ్వాసంతో ఆయన పనిచేశారని మంత్రి చెప్పారు. నేటి యువత జైపాల్‌రెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, అంగవైకల్యం విజయానికి అడ్డంకి కాదని, దృఢ సంకల్పమే మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చుతుందనే విషయాన్ని ఆయన జీవితం నిరూపించిందన్నారు. ప్రజాసేవ పట్ల నిబద్ధత, ప్రజాస్వామ్య విలువల పట్ల అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, జైపాల్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాహిత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.







**నకిరేకల్ :-**

కేతపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ఊర యాదగిరి గారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి.,నకిరేకల్ పట్టణ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ గారు స్వల్ప అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుఉండగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని., నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన మాజీ యంపిటిసి పుట్ట సత్యనారాయణ గారు స్వల్ప అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుఉండగా వారిని



పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..





**నకిరేకల్ :-**

నకిరేకల్ మున్సిపాలిటీ.. 15, 16, 18, 19, 20 వార్డుల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారుఈ సందర్భంగా



ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...- నకిరేకల్ పట్టణంలోని వివిధ వార్డుల్లో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.- పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.21 కోట్లతో డ్రైయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. - నకిరేకల్ పట్టణానికి 800 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. - గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన బతుకమ్మ చీరలు నాణ్యత లేక ప్రజలకు ఉపయోగపడలేదని విమర్శించారు. - కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి చీరలు, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. - నకిరేకల్ పట్టణంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. - అలాగే పట్టణానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైనట్లు పేర్కొన్నారు. - రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రజల ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# అండర్-18 ఆసియా కప్ లో భారత్ ఘన విజయం!

జపాన్‌లోని కాకామిగహారా వేదికగా జరుగుతున్న అండర్-18 ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత పురుషుల జట్టు మరోసారి లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసింది. సోమవారం జరిగిన పూల్-ఎ మ్యాచ్‌లో కెప్టెన్ కేతన్ కుష్వాహా మెరుపు దాడితో భారత్ 4-1 గోల్స్ తేడాతో బలమైన దక్షిణ కొరియా జట్టును సులువుగా ఓడించింది. ఈ విజయంతో లీగ్ దశలో ఆడిన 3 మ్యాచ్‌ల్లో భారత్‌కు ఇది రెండో విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో భారత కెప్టెన్ కేతన్ కుష్వాహా ముందుండి జట్టును నడిపించాడు. మ్యాచ్ 3వ, 36వ నిమిషాల్లో రెండు కీలక గోల్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కేతన్ కుష్వాహాతో పాటు వరిందర్ సింగ్(5వ నిమిషం), షారూఖ్ అలీ(54వ నిమిషం) చెరో గోల్ చేసి స్కోరు బోర్డును పరుగెత్తించారు. కొరియా జట్టు తరఫున కెప్టెన్ యూన్ జెహ్యాక్ 21వ నిమిషంలో ఏకైక గోల్ సాధించాడు. ప్రస్తుతం పూల్-ఎ లో భారత్, కొరియా, జపాన్ జట్లు ఆరేసి పాయింట్లతో సమానంగా ఉన్నప్పటికీ.. మెరుగైన గోల్ డిఫరెన్స్ కారణంగా భారత్ గ్రూప్ టాప్‌లో నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో రెండు పూల్స్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. కొరియాపై సాధించిన ఈ భారీ విజయం భారత్ సెమీస్ అవకాశాలను మరింత మెరుగుపరిచింది. మ్యాచ్ ప్రారంభం నుంచే భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మొదటి క్వార్టర్ ఐదో నిమిషానికే భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆట 3వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను రాహుల్ యాదవ్ పాస్ సాయంతో కెప్టెన్ కేతన్ గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే 5వ నిమిషంలో గాజీ ఖాన్ అందించిన అద్భుతమైన పాస్‌ను వరిందర్ సింగ్ ఏమాత్రం తడబడకుండా గోల్ పోస్ట్‌లోకి పంపి ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. రెండో క్వార్టర్ లో కొరియా పుంజుకుని 21వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చి స్కోరును 2-1కి తగ్గించింది. అయితే మూడు, నాల్గవ క్వార్టర్లలో భారత్ మళ్లీ ఆటపై పట్టు సాధించింది. 36వ నిమిషంలో కేతన్ కుష్వాహా వ్యక్తిగత రెండో గోల్ కొట్టి భారత్‌కు 3-1 ఆధిక్యాన్ని అందించాడు. మ్యాచ్ ముగిసే సమయానికి (53వ నిమిషంలో) కొరియా గోల్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ.. భారత గోల్‌కీపర్ ఆయుష్ రజక్ అద్భుతమైన డిఫెన్స్‌తో దానిని అడ్డుకున్నాడు. ఆ మరుసటి నిమిషంలోనే భారత్ ఎదురుదాడికి దిగి, షారూఖ్ అలీ క్లాస్ షాట్‌తో నాల్గవ గోల్ కొట్టి 4-1తో భారత్ విజయాన్ని ఖరారు చేశాడు. టీమిండియా తన తదుపరి పూల్-ఎ మ్యాచ్‌లో జూన్ 3న చైనీస్ తైపీతో తలపడనుంది.




# లక్ష్మణ్ జట్టును నడిపించిన తీరు అమోఘం

జింబాబ్వే పర్యటనలో శుభారంభం చేసిన టీమిండియా.. తమ వరుస పరాజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పసికూన ఐర్లాండ్‌తో పాటు ఇంగ్లండ్‌తో సిరీస్‌ల్లో క్లీన్ స్వీప్ అయిన భారత్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. వరుసగా 7 మ్యాచ్‌ల్లో ఒక్క విజయం సాధించలేకపోయిన భారత్.. జింబాబ్వే పర్యటనలో ఊరట విజయాన్ని అందుకుంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం హరారే వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన భారత్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో టీమిండియా అదరగొట్టింది. బౌలింగ్‌లో మయాంక్ యాదవ్ అద్వితీయమైన ప్రదర్శన కనబర్చగా.. బ్యాటింగ్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే ఈ పర్యటనకు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దూరంగా ఉండగా.. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ) డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని సపోర్ట్ స్టాఫ్ కూడా టీమిండియాకు సేవలందిస్తుంది. గంభీర్‌తో పాటు అతని సపోర్ట్ స్టాఫ్‌కు ఈ పర్యటనను విశ్రాంతి కల్పించారు. వీవీఎస్ లక్ష్మణ్ పర్యవేక్షణలో టీమిండియా తొలి విజయం సాధించడంతో ఆయననే హెడ్ కోచ్‌గా కొనసాగించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. జింబాబ్వేతో మ్యాచ్‌లో భారత బౌలింగ్ బాగుందని, అనుభవం లేని బౌలర్లతో లక్ష్మణ్ జట్టును నడిపించిన తీరు అమోఘమని కొనియాడుతున్నారు. కనీసం టీ20 ఫార్మాట్‌లోనైనా లక్ష్మణ్‌ను కోచ్‌గా కొనసాగించాలని బీసీసీఐని కోరుతున్నారు. టీమ్ ప్లానింగ్ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 125 పరుగులే చేసింది. వెస్లీ మధెవెరే(34 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 39), తడివానషే మరుమాని(20 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 27 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్(2/18), ప్రిన్స్ యాదవ్(2/16) రెండేసి వికెట్లు తీయగా.. శివమ్ దూబే, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 13.2 ఓవర్లలోనే 3 వికెట్లకు 126 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ(19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) విధ్వంసకర హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇషాన్ కిషన్(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 35), శ్రేయస్ అయ్యర్(24 బంతుల్లో 3 ఫోర్లతో 28 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు.



# సంజీవ్ గోయెంకా అత్యంత చెత్త యజమాని

### ఐపీఎల్ సృష్టికర్త, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ

లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాపై ఐపీఎల్ సృష్టికర్త, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే సంజీవ్ గోయెంకా అత్యంత చెత్త యజమాని అని, మాట తప్పిన మూర్ఖుడంటూ మండిపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో జట్టు వైఫల్యానికి బాధ్యుడిని చేస్తూ రిషభ్ పంత్‌ను తప్పించడాన్ని లలిత్ మోదీ తప్పుబట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాపై ఐపీఎల్ సృష్టికర్త, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ చరిత్రలోనే సంజీవ్ గోయెంకా అత్యంత చెత్త యజమాని అని, మాట తప్పిన మూర్ఖుడంటూ మండిపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో జట్టు వైఫల్యానికి బాధ్యుడిని చేస్తూ రిషభ్ పంత్‌ను తప్పించడాన్ని లలిత్ మోదీ తప్పుబట్టాడు.

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# మంగళవారం మూవీకి సీక్వెల్

తెలుగు సినీ పరిశ్రమలో తనదైన మేకింగ్ స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి మరోసారి ప్రేక్షకులను థ్రిల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. 'ఆర్ఎక్స్ 100' సినిమాతో దర్శకుడిగా సంచలన విజయాన్ని అందుకున్న ఆయన, 'మహాసముద్రం' తో నిరాశపరిచినా, 'మంగళవారం' చిత్రంతో మళ్లీ బ్లాక్‌బస్టర్ హిట్ సాధించారు. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఆ మిస్టరీ థ్రిల్లర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందిన 'శ్రీనివాస మంగాపురం' చిత్రం జూలై 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో రషా తడానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్ బాబు, నరేష్, బ్రహ్మాజీ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో అజయ్ భూపతి తన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తికర విషయాలు వెల్లడించారు.


# విశ్వనాథ్ అండ్ సన్స్...తమిళ సినామానే

### తెలుగులో డబ్ చేసి విడుదల చేస్తున్నాం

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఒకటి. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్యకు జోడీగా యువ నటి మమితా బైజు నటిస్తుండగా, ఆగస్టు 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో దర్శకుడు వెంకీ అట్లూరి తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమాపై చాలా రోజులుగా ప్రచారంలో ఉన్న ఒక ముఖ్యమైన విషయానికి క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు భాషల్లో ఒకేసారి చిత్రీకరించిన ద్విభాషా సినిమాగా చాలా మంది భావించారు. అయితే అది పూర్తిగా నిజం కాదని ఆయన స్పష్టం చేశారు. 'విశ్వనాథ్ అండ్ సన్స్‌ను పూర్తిగా తమిళ భాషలో మాత్రమే చిత్రీకరించాం. తర్వాత తెలుగు ప్రేక్షకుల కోసం డబ్బింగ్ వెర్షన్‌ను విడుదల చేస్తున్నాం. ఇది బైలింగ్వల్ సినిమా కాదు' అని వెల్లడించారు. దీంతో ఈ చిత్రంపై నెలకొన్న సందేహాలకు తెరపడింది. తెలుగు నిర్మాతలు నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న కారణంగా ఈ సినిమాను చాలా మంది తెలుగు-తమిళ ద్విభాషా చిత్రంగా భావించారు. కానీ దర్శకుడి తాజా వ్యాఖ్యలతో ఇది తమిళ చిత్రంగానే రూపొంది, తెలుగులో డబ్ అవుతున్న సినిమా అని స్పష్టమైంది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రచార చిత్రాలు, సూర్య స్టైలిష్ లుక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలు కలగలిపిన కథతో ఈ సినిమా తెరకెక్కుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. విడుదలకు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# అమెరికా ప్రచారంలో రామాయణ టీమ్

దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తోన్న పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ' గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతోన్న ప్రముఖ శాన్ డియాగో కామిక్-కాన్ 2026 వేడుకల్లో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. రణ్‌బీర్ కపూర్, యశ్, దర్శకుడు నితీశ్ తివారీతో పాటు నిర్మాత నమిత్ మల్హోత్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రణ్‌బీర్ కపూర్‌పై యశ్ ప్రశంసలు కురిపించారు. 'రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. రణ్‌బీర్ కపూర్ గొప్పగా నటించాడు. ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా చూసినప్పుడు అతడి నిబద్ధత కనిపిస్తుంది. ఇలాంటి సినిమాను చిత్రీకరించాలంటే సంకల్ప బలం ఉండాలి. మంచి టీమ్ ఉన్నప్పుడు ప్రతీది కలిసి వస్తుంది.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434